క్లుప్తంగా

కరాటే విద్యార్థులకు సీపీ అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న సీపీ శ్రీనివాస్

గోదావరిఖని: కరాటేలో ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ గురువారం అభినందించారు. 9వ జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ కుంగ్ ఫూ కరాటే పోటీలు హనుమకొండ కాజీపేట్‌లో కజామ్ స్పోర్ట్స్ కరాటే– కుంగ్ ఫూ మార్షల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. గోదావరిఖనితో పాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి హుయాన్–చుంగ్–కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ ఎం.రాజేశం ఆధ్వర్యంలో పదిమంది విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్‌రావు, గ్రంథాలయ చైర్మన్ అన్నయ్యగౌడ్

సుల్తానాబాద్: ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మండలంలోని రైతులు ఈనెల 28, 29, 30వ తేదీల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చలో మహబూబ్‌నగర్ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రత్యేకశ్రేణి కార్యదర్శి మనోహర్ పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి ప్రభుత్వ విప్ సాయం

ధర్మారం: మండలంలోని రామయ్యపల్లికి చెందిన నిరుపేద విద్యార్థిని భూతగడ్డ సింధూజ ఉన్నత చదువు కోసం ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ ఆర్థికసాయం అందజేశారు. భూతగడ్డ నర్సింహులు– భాగ్యలక్ష్మి దంపతుల కూతురు సింధూజకు హైదరాబాద్‌లోని యశోద ఫిజియోథెరపీ కాలేజీలో ఫిజియోథెరపీగా అడ్మిషన్ వచ్చింది. అయితే అడ్మిషన్ ఫీజుతో పాటు ఇతర ఖర్చులు భరించే స్థోమత లేక ఇంటి వద్దే ఉంటోంది. విషయం తెలుసుకున్న విప్ లక్ష్మణ్‌కుమార్ కాలేజీకి చెల్లించాల్సిన అడ్మిషన్ ఫీజు రూ.45వేలు చెల్లించి కాలేజీలో చేర్పించారు. ఇతర ఖర్చులు తానే భరిస్తానని విద్యార్థికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి సింధూజతో పాటు తల్లి భాగ్యలక్ష్మి విప్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలకు డెస్క్ బెంచీలు అందజేత



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం మారేడుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గురువారం లయన్స్‌క్లబ్ ఆఫ్ ఎంజేఎఫ్ ఆధ్వర్యంలో 25డెస్క్ బెంచీలు అందజేశారు. జోనల్ చైర్మన్ రేకులపల్లి శశాంక సహకారంతో విద్యార్థుల సౌకర్యార్థం అందజేశారు. హెచ్‌ఎం జానకి, క్లబ్ సభ్యులు రమేశ్, రాంకిషన్, సత్యనారాయణ, సాదుల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ జైపాల్‌రెడ్డి, శ్రీనాథ్‌కుమార్, తిరుపతి, రాంరెడ్డి ఉన్నారు.

బ్లాక్‌స్పాట్‌ల పరిశీలన



బ్లాక్‌స్పాట్ పరిశీలిస్తున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

గోదావరిఖని: రాజీవ్ రహదారిపై బ్లాక్‌స్పాట్‌లను గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ పోలీసులతో కలిసి గురువారం పరిశీలించారు. హెచ్‌కేఆర్ ఇన్‌చార్జి రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్‌ఐ హరిశేఖర్‌తో కలిసి రాజీవ్ రహదారి మున్సిపల్ జంక్షన్, ఆర్టీసీ బస్టాండ్, మంథని క్రాస్ రోడ్డులో పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన చర్యలను పర్యవేక్షించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

ధర్మారం: మండలంలోని మల్లాపూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్‌కుమార్ గురువారం సందర్శించారు.



పెద్దపల్లిరూరల్: నివాళి అర్పిస్తున్న నాయకులు



మంథని: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ధర్మారం: నివాళి అర్పిస్తున్న నాయకులు

జ్యోతిబాపూలే వర్ధంతి

పెద్దపల్లిరూరల్: పట్టణంలో గురువారం మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా స్థానిక నాయకులు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు బి.సురేశ్‌గౌడ్, నాయకులు సారయ్య, మస్రత్, శ్రీమాన్, మల్లయ్య, సంపత్, సుభాష్‌రావు, సురేశ్, శ్రీనివాస్‌గౌడ్, జగదీశ్, వీరేశ్ ఉన్నారు.

గోదావరిఖనిటౌన్: మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక మాల మహానాడు కార్యాలయంలో నాయకులు దుబాసి బొందయ్య, జైకుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు పిట్టల వెంకటి, నంది నాగేశ్వరరావు, ఎరుకల లింగమూర్తి, నంది నరేశ్, దార రాజయ్య, దుబాసి సంజీవ్, మామిడిపల్లి శీను, శనిగరం చంద్రశేఖర్, సోగాల వెంకటి, పోశం, కొండ కుమార్ పాల్గొన్నారు.

మంథని: మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, నాయకులు కుడుదుల వెంకన్న, జనగామ నర్సింగారావు, అజీంఖాన్, గోటికార్ కిషన్, బూడిద శంకర్, మంథని సత్యనారాయణ, సదయ్య, పర్వతాల్, శ్రీనివాస్ ఉన్నారు.

రామగిరి: సెంటినరికాలనీ మార్కెట్ చౌరస్తాలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా జ్యోతిబాపూలే విగ్రహానికి నివాళి అర్పించారు. ఆయా పార్టీల మండల అధ్యక్షులు శంకేశీ రవీందర్, రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

ధర్మారం: మండల కేంద్రంలో గురువారం మహాత్మా జ్యోతిరామ్‌పూలే వర్ధంతి నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సాగంటి కొండయ్య ఆధ్వర్యంలో బీసీ నాయకులు అంబేడ్కర్ చౌరస్తాలో జ్యోతిరామ్‌పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ము స్వామి, మందపెల్లి సత్యం, నార రమేశ్, జంగ గట్టయ్య, మంచర్ల లచ్చయ్య, పోతురాజుల తిరుపతి, అంజయ్య, కొండ తిరుపతి, ఎనుగంటి గంగయ్య, కంసాని ఎల్లయ్య పాల్గొన్నారు.

వసతి గృహాల్లో భద్రత కల్పించండి



మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

మంథని: ప్రభుత్వ వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించి, విద్యార్థులకు భద్రత కల్పించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన మంథనిలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. మంథనిలో వసతి గృహ సంఘటన దురదుష్టకరమన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అలసత్వం ప్రదర్శించిన అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. అనంతరం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు కొండపాక సత్యప్రకాశ్, బోగోజు శ్రీనివాస్, పోతరవేణి క్రాంతికుమార్, నాంపల్లి రమేశ్, సబ్బని సంతోష్, వొజ్జల మురళీకృష్ణ, సాగర్, అశోక్ పాల్గొన్నారు.

పార్టీ సిద్ధాంతాలు చేరవేయడమే లక్ష్యం

జ్యోతినగర్: దేశంలో, రాష్ట్రంలో బీజేపీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడమే లక్ష్యమని పార్టీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌లోని శ్రీమయి గ్రాండ్‌లో గురువారం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ గ్రామం, పట్టణంలో సభ్యత్వం చేరికలు మరింత వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా సభ్యత్వ ప్రభారి ఆరుముళ్ల పోచన్న, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ క్యాతం వెంకటరమణ, మండల అధ్యక్షుడు కోడూరి రమేశ్, జనగామ భూమయ్య, బాణాల స్వామి, మామిడాల శ్రీనివాస్, కొండపర్తి సంజీవ్, అందె రాజ్‌కుమార్ చారి, మచ్చ విశ్వాస్, సిలివేరు అంజి, ఈదునూరి నర్సింగ్, మాడ ప్రభాకర్‌రెడ్డి, జక్కుల ప్రవీణ్, జక్కన బాలు, కందుల సత్తయ్య, సంతోష్, రాజేందర్, గోపు రామయ్య పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం చేయాలి



మంత్రితో మాట్లాడుతున్న జనక్ ప్రసాద్

గోదావరిఖని: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సింగరేణి కార్మికుల సొంతింటి కల సాకారం చేయాలని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ కోరారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకునేందుకు రెండేళ్ల కనీస సర్వీసు ఉండాలనే నిబంధన ఎత్తివేయాలన్నారు. కోలిండియా మాదిరిగా పెర్క్స్ పై ఇన్‌కంటాక్స్ మాఫీ చేయాలని కోరారు. ఆయన వెంట నర్సింహారెడ్డి, ధర్మపురి తదితరులున్నారు.

నాణ్యమైన పదార్థాలనే వినియోగించాలి



భోజనం తింటున్న జిల్లా అధికారి వేణుగోపాల్

పాలకుర్తి: ప్రభుత్వ హాస్టళ్లలో భోజనం తయారు చేసేందుకు నాణ్యమైన పదార్థాలనే వినియోగించాలని జిల్లా సంక్షేమాధికారి వేణుగోపాల్ సూచించారు. గురువారం పాలకుర్తి మండల పుట్నూర్ గ్రామశివారులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా సంక్షేమాధికారి, జీసీడీవో కవిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనం, విద్యా బోధన తీరు, స్థానిక సదుపాయాలను పరిశీలించారు. ఈసందర్భంగా పలు సూచనలు చేశారు. విద్యార్థులకు వేడివేడి భోజనం అందించాలని, నిల్వ చేసిన ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని అన్నారు. హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు కార్యక్రమాన్ని గురువారం పెద్దపల్లి మండలం అప్పన్నపేట జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 32 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల హెచ్‌ఎం పురుషోత్తమరావు, కార్యక్రమ ఇన్‌చార్జి లక్ష్మణ్, జిల్లా బాధ్యులు గద్దె శ్రీనివాస్ తదితరులు పర్యవేక్షించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు డిసెంబర్ 14,15,16వ తేదీల్లో ఆదిలాబాద్‌లోని డైట్ కాలేజీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. విజేతలకు మెమొంటోలు, ప్రశంస పత్రాలు అందించారు. విష్ణు, రహీం, శ్రీనివాస్ తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

• జేఎన్టీయూ కళాశాలలో ఉచిత వైద్యశిబిరం

రామగిరి: హైదరాబాద్‌కు చెందిన రోహిణి ఫౌండేషన్‌ధాధ్వర్యంలో గురువారం సెంటినరికాలనీ జేఎన్టీయూ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కళాశాలలోని ఇండోర్ గేమ్స్ షెడ్‌లో విద్యార్థులకు దంత, రక్తహీనత వైద్య పరీక్షల శిబిరాన్ని ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. సుమారు వెయ్యి మంది విద్యార్థులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. దంత పరీక్షలు నిర్వహించుకున్నవారికి కిట్లు అందజేస్తామని, రెండు రోజుల పాటు కళాశాలలో వైద్య శిబిరం నిర్వహిస్తామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ సదానందం, శ్రీధర్, సుమన్ పాల్గొన్నారు.

• పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

ముత్తారం: మండలంలోని పారుపల్లి పంచాయతీ శాలగుండ్లపల్లిలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఎంపీడీవో సురేశ్ ఆకస్మిక తనిఖీ చేశారు.

• దీక్షా దివస్ విజయవంతం చేయాలి

జూలపల్లి: దీక్షాదివస్ విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ కోరారు. జూలపల్లిలో గురువారం ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించే దీక్షాదివస్‌లో మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొనాలని కోరారు. మేర శ్రీనివాస్, సతీశ్ ఉన్నారు.

• కంటి వైద్య శిబిరానికి స్పందన

సుల్తానాబాద్: పట్టణంలోని జవహర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కంటివైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రాములు ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌కు చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు గురువారం ఏర్పాటు చేసిన శిబిరంలో పలువురికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందజేశారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఆసుపత్రిలో ఉచితంగా చేస్తమన్నారు. వైశ్యసంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ పాల్గొన్నారు.

• అట్రాసిటి కేసుపై విచారణ

ముత్తారం: మండలంలోని సీతంపేటలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుపై గురువారం గోదావరిఖని ఏసీపీ మడుత రమేశ్ విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన అన్నం రాయమల్లు కులం పేరుతో దూషించాడని మాజీ సర్పంచ్ పులిపాక నగేశ్ చేసిన ఫిర్యాదు మేరకు నాలుగురోజుల క్రితం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నరేశ్ కేసు నమోదు చేశారు. ఏసీపీ విచారణ చేపట్టి బాధితుల నుంచి వివరాలు సేకరించారు.

• పరామర్శ

ధర్మారం: మండలంలోని బంజేరుపల్లి తండా టికి చెందిన భూక్య రాజేశంనాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ భూక్య సరిత రాజునాయక్, బీఆర్‌ఎస్ మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు అజ్మీర మల్లేశ్‌నాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు మాజీ ఉపసర్పంచ్ తిరుపతినాయక్, రాజేందర్‌నాయక్ పాల్గొన్నారు.

• బసంత్‌నగర్‌లోనే ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలి

పాలకుర్తి: జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయనున్న విమానాశ్రయాన్ని పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోనే ఏర్పాటు చేయాలని ఈసాలతక్కళ్ళపల్లి గ్రామస్తులు బాలసాని వెంకట్, నలిమెల శ్యాం కుమార్, బాలసాని మల్లేశ్, అశోక్, సాయి కోరారు. గురువారం మండల తహసీల్దార్ జ్యోతిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

• తహసీల్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.50లక్షలు మంజూరు చేసింది. పాత భవనంలో రెవెన్యూ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఈ భవనం వర్షానికి ఉరుస్తూ రికార్డులు తడిచి విధులకు ఆటంకం కలుగుతోంది. నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ చొరవతో అసెంబ్లీ నియోజకవర్గ నిధులతో పాటు స్పెషల్ గ్రాంటు నిధులు మంజూరు చేయించారు.

• కొవ్వొత్తుల ర్యాలీ

గోదావరిఖనిటౌన్: హైదరాబాద్ అంబేద్కర్ లా కళాశాలలో మూడో సంవత్సరం న్యాయ విద్య చదువుతున్న ఇస్లావత్ శ్రావ్య అనుమానాస్పద మృతికి కారణమైన నేరస్తులను కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శైలజ, కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ప్రదీప్‌కుమార్, ప్రకాశ్, మురళి, నాగలక్ష్మి, రజిత, సుజాత, సంతోష్, దాదాసలాం, లింగస్వామి, ధరణి పాల్గొన్నారు.

• ఉచిత నేత్ర వైద్య శిబిరం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ సొసైటీ కార్యాలయంలో గురువారం లయన్స్‌క్లబ్ ఆఫ్ రామగుండం మగువ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ సోమారపు లావణ్య మాట్లాడారు. 20మందికి దృష్టిలోపాలు గుర్తించి రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. రామగుండం మగువ అధ్యక్షురాలు సునీత, బీన, తిరుమల, సద్గుణ, స్వరూప, జ్యోతి పాల్గొన్నారు.

• విద్యార్థులకు అవగాహన

మంథని: మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలు, సైబర్ మోసాలపై మంథని సీఐ రాజు గురువారం అవగాహన కల్పించారు. ఎస్సై సత్యనారాయణ ఉన్నారు.

• యాంటీ డ్రగ్స్‌పై అవగాహన

ధర్మారం: మండలంలోని దొంగతుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం షీటీం ఇన్‌చార్జి మల్లన్న ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

ధర్మారం: మండలంలోని దొంగతుర్తి గ్రామంలో గురువారం మోటార్‌సైకిల్, ట్రాక్టర్‌కు ఢీకొన్న ఘటనలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న పెద్దపల్లి మండలం పాల్తెం గ్రామానికి చెందిన సార్ల చరన్‌కు తీవ్రగాయలయ్యాయి. రోడ్డు క్రాస్ చేసి వెళ్తున్న ట్రాక్టర్‌కు మోటార్ సైకిల్‌పై వస్తున్న చరన్ వెనకనుంచి ఢీకొనడంతో తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ముగ్గురు మందుబాబులకు జైలు

పెద్దపల్లిరూరల్: డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 14 మందికి జైలు శిక్ష విధిస్తూ గురువారం జూనియర్ సివిల్ జడ్జి మంజుల తీర్పు నిచ్చారు. వారిలో 11మందికి రూ.11,400 జరిమానా విధించారు. ఒకరికి 3రోజులు, మరో ఇద్దరికి 2రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారని ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్ తెలిపారు.

డ్రైనేజీలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

గోదావరిఖని: స్థానిక మున్సిపల్ ఆఫీస్ వెనకాల గల డ్రైనేజీ కాలువలో పడి గుర్తు తెలియని వ్యక్తి(35) మృతి చెందాడు. ప్రమాదవశాత్తు కాలువలో పడ్డాడా? ఏదైనా అనుకోనివిధంగా జరిగిందా అనేది తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీలో భద్రపర్చారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులను సంప్రదించాలని సీఐ ఇంద్రసేనారెడ్డి సూచించారు.

గురుకుల విద్యాలయాలపై దృష్టిసారించాలి

పెద్దపల్లిరూరల్: గురుకుల విద్యాలయాల్లో చేరిన విద్యార్థులకు నాసిరకం భోజనం అందిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడడం సరికాదని ఏబీవీపీ హాస్టల్స్ కన్వీనర్ ప్రవీణ్ అన్నారు. పెద్దపల్లిలో గురువారం ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యత లేని భోజనం అందిస్తున్నారని ఆరోపించారు. పాలకులు చొరవ చూపి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కన్వీనర్ రాజశేఖర్, దినేశ్, అరవింద్, శివకుమార్, మణికంఠ, ఉదయ్‌కిరణ్, శివనాథ్ ఉన్నారు.

మండల స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని విశ్వభారతి హైస్కూల్‌లో గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో గురువారం భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. విశ్వభారతి, సెయింట్ జోసెఫ్, నవోదయ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సాయి విద్యాలయాలకు చెందిన 50మంది విద్యార్థులు పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ముత్తారం: మండలంలోని ఓడెడ్ మానేరులో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తాత్కాలిక మట్టిరోడ్డులో గురువారం లారీ దిగబడింది. ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ఉదయం లారీ దిగబడిన విషయం తెలియక వరంగల్, జయశంకర్, పెద్దపల్లి, మంచిర్యాలకు వెళ్లే ప్రయాణికులు తిరిగి వెళ్లారు. తాత్కాలిక మట్టిరోడ్డు నిర్వాహకులు, అధికారులు స్పందించి దిగబడిన లారీని తీయించారు. రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు.



వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

పనిచేసే కార్మికులకు గుర్తింపు



నగదు బహుమతి అందిస్తున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: సంస్థ కోసం పనిచేసే కార్మికులకు తప్పకుండా తగిన గుర్తింపు ఉంటుందని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. అక్టోబర్‌లో అత్యధిక ట్రిప్పులు సాధించిన ఓసీపీ–3 ఉద్యోగులకు గురువారం నగదు బహుమతి అందజేశారు. ప్రోత్సాహకాలు అందుకున్న ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకొని మిగతా ఉద్యోగులు ముందుకు సాగాలన్నారు. ఉద్యోగులందరూ కలిసికట్టుగా ముందుకు సాగి రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్‌వోటూ జీఎం ఎం.రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్‌కుమార్, డీజీఎం పర్సనల్ ఎస్.అనిల్‌కుమార్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, గని మేనేజర్ పాపయ్య పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధన ఐఎన్‌టీయూసీతోనే సాధ్యం



మాట్లాడుతున్న కోట రవీందర్‌రెడ్డి

రామగిరి: సింగరేణి కార్మిక హక్కుల సాధన ఐఎన్‌టీయూసీతోనే సాధ్యమని ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి అన్నారు. ఏపీఏ గనిలో పిట్ సెక్రటరీ మందల కొమురయ్య అధ్వర్యంలో గురువారం గేట్ మీటింగ్ నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులకు ఇంటి స్థలంతో పాటు ఐటీ మినహాయింపు విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, మినిమమ్ వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో ఆర్జీ–3 ఏరియాలో కార్మికుల సంక్షేమం కోసం సెంటినరికాలనీ నుంచి గోదావరిఖని వరకు ఫోర్‌లేన్ రోడ్డు, సెంటినరికాలనీలో తాగునీటి పరిష్కారానికి రూ.9కోట్లతో నూతన పైపులైన్ నిర్మాణం, జీఎం స్ట్రక్చరల్ సమావేశంలో తెలిపిన విధంగా ఏపీఏ గని నుంచి 150 మంది జనరల్ మజ్దూర్లను ఆర్జీ–3 ఏరియాలకు బదిలీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ గడ్డం తిరుపతి, బ్రాంచ్ సెక్రటరీ సాయికృష్ణ, నాయకులు రామరావు, వెంకటేశ్, సర్వన్, ప్రేమ్, జుబేర్, నరేందర్, రాజు, సతీశ్, అంజి పాల్గొన్నారు.

పదోన్నతి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

రామగిరి: సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లలుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు పదోన్నతి పొందేందుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–3 ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి సూచించారు. ఆర్జీ–3 ఏరియాలోని ఓసీపీ–2 గనిలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళలకు సంబంధిత కమిటీ ఆధ్వర్యంలో గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సర్ఫేస్‌లో పనిచేసేందుకు వీలుగా ఉన్న 16 రకాల పోస్టుల గురించి తెలియజేసి, ఆ హోదాలో ఉండే పని విధానాన్ని వివరించారు. కౌన్సెలింగ్‌కు 10మంది మహిళా ఉద్యోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ సీ.హెచ్.వెంకటరమణ, ఐఈడీజీఎం చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరింటెండెంట్ కృపానంద్ భాస్కర్, సంక్షేమాధికారి మురళి పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

గోదావరిఖని: యైటింక్లయిన్‌కాలనీ అబ్దుల్‌కలాం స్టేడియంలో ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ నాయకులు గురువారం ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్యను కోరారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాలులో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో అధికారులతో పలు సమస్యలపై చర్చించారు. సెక్టార్–3 డిస్పెన్సరీలో 24గంటల పాటు డ్యూటీ డాక్టర్ అందుబాటులో ఉండాలన్నారు. ప్రమాదాలను నివారణకు హలేజ్ రోడ్డు పక్కన ఉన్న 100 టన్నులు, 60 టన్నుల డంపర్ల పార్కింగ్ యార్డ్‌ను వ్యూపాయింట్ వద్దకు మార్చాలని కోరారు. సమావేశంలో నాయకులు జిగురు రవీందర్, అన్నారావు, రాజరత్నం, వెంకటేశ్వర్లు, సాంబశివరావు, అధికారులు మధుసూదన్, నెహ్రూ, రాముడు, సంతోష్‌కుమార్, ధనుంజయ్, ఎర్రన్న, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి అధికారికి సన్మానం



రామగిరి: ఏపీఏ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కోరెం జనార్దన్ ఇటీవల డీజీఎంగా పదోన్నతి పొందగా ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఏపీఏ ఏరియాలో ల్యాంప్‌లు పనిచేయక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని కోట రవీందర్‌రెడ్డి ల్యాంప్ రూమ్‌ను పరిశీలించారు. యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నాయకులు గడ్డం తిరుపతి, సాయికృష్ణ, ప్రేమ్, జుబేర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

జూలపల్లి: ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరతో పాటు అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్ము పోచాలు అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో గురువారం హాకా, మార్కెటింగ్ శాఖ అధికారులతో కలిసి మాట్లాడారు. రైతులు తాము పండించిన పంటలు మార్కెట్‌లో విక్రయించాలని కోరారు. మార్కెట్ సెక్రటరీ సయ్యద్ అమీద్ అలీ, హాకా డీఎం కృష్ణయ్య, హాకా సెంటర్ ఇన్‌చార్జి సుదర్శన్ తదితరులు ఉన్నారు.